వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, నవంబరు 10, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ప్రతి అమెరికన్‌కు 2వేల డాలర్లు.. ట్రంప్ సంచలన ప్రకటన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడైన టారిఫ్ విధానాన్ని సమర్థించుకుంటూ సంచలన ప్రకటన చేశారు. తన ప్రభుత్వం టారిఫ్ పన్నుల ద్వారా వసూలు చేస్తున్న ఆదాయం నుంచి త్వరలోనే ప్రతి అమెరికన్‌కు కనీసం 2వేల డాలర్ల చొప్పున పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, అధిక ఆదాయం ఉన్న సంపన్నులకు ఈ పథకం వర్తించదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ ప్రకటన చేశారు. తన టారిఫ్ విధానాన్ని విమర్శిస్తున్న వారిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "టారిఫ్‌లను వ్యతిరేకించేవాళ్లు మూరు?లు!" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.



## ఏ మతస్తులైనా సంఘ్‌లో చేరవచ్చు..

::: ఆర్ఎస్ఎస్ అధినేత భాగవత్

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాదులో మీట్ ది ప్రెస్ కార్యక్రమం

జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానాలు

కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం లేదని ఎద్దేవా

పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని విమర్శలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్ జాతకంలో అధికార యోగం అనే రేఖే లేదని, ఆయన దశ బాగోలేనప్పుడు తండ్రి కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం ఉండదని ఎద్దేవా చేశారు. పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే 'పుష్ప' సినిమాలోని శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేశారని ఆరోపించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా ఏ రంగంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించలేదు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికైనా

(మిగతా 2వ పేజీలో)



## ఆరు హామీల పేరుతో కాంగ్రెస్ మోసం: కేటీఆర్

'జూబ్లీహిల్స్ తీర్పే కాంగ్రెస్ పతనానికి ఆరంభం'

'రేవంత్ పాలన చిల్లర రాజకీయాలకు నిదర్శనం'

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు పాఠం నేర్పండి: కేటీఆర్

హైదరాబాద్: ఓట్ల కోసం తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీతను ఘన విజయం సాధింపజేస్తే, అది ప్రజలతో దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి ఆరంభమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. "జూబ్లీహిల్స్ ప్రజలు ఇవ్వబోయే తీర్పే రేవంత్ రెడ్డి పదవిలో మూడేళ్లు కొనసాగుతారా, లేక మూడు నెలల్లోనే కిందికి దిగుతారా అనే సమాధానం ఇస్తుంది," అని కేటీఆర్ అన్నారు. "రేవంత్ రెడ్డి విధానం చూసి

(మిగతా 2వ పేజీలో)



## సమావేశానికి ఆలస్యం.. 10 పుష్-అప్‌లు తీసిన రాహుల్ గాంధీ

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ శిక్షణా శిబిరానికి ఆలస్యంగా వచ్చిన రాహుల్ గాంధీ

నిబంధనల ప్రకారం శిక్షగా 10 పుష్-అప్‌లు తీయాలన్న ఇన్‌ఛార్జ్

వెంటనే అంగీకరించి పుష్-అప్‌లు తీసిన రాహుల్

ఆయన్ను అనుసరించిన ఇతర జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఓ సరదా శిక్ష

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక... మూతపడిన మద్యం దుకాణాలు

అమల్లోకి వచ్చిన 144 సెక్షన్, కట్టుదిట్టమైన భద్రత

పోలింగ్ కేంద్రాల వద్ద ఐదుగురికి మించి గుమికూడటంపై నిషేధం

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రిముఖ పోటీ

నవంబర్ 14న కౌంటింగ్ రోజు కూడా వైన్ షాపుల మూసివేత



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం (నవంబర్ 11) పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం నుంచే కఠిన ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగియడంతో, అధికారులు శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని

(మిగతా 2వ పేజీలో)




# తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే మా అజెండా..

**ప్రతి అడుగు భావితరాల భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధి కోసమే**

**– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్**

**కాంగ్రెస్ ను ఆదరించాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జోరుగా ప్రచారం.**

**మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ప్రచారం నిర్వహించారు.**



ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే మా ప్రభుత్వ 'అజెండా' అని కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు ఈ ఉప ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బీఆర్ఎస్, బీజేపీ మాపై 'దుష్ప్రచారం'చేస్తున్నాయన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఆదివారం సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డి గూడలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ లో మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ అబ్జర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ గారు, ఎల్లారెడ్డిగూడెం పెద్దలు ,యాదవ్ నగర్ కాలనీ, పైల్వాన్ పెద్ద శ్రీశైలం యాదవ్, గుంటి శీను పైల్వాన్ ,ఎండి జాఫర్ , కలిసి పలు కాలనీల్లో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పాలనలో దొర్లిన తప్పులను సరిదిద్దేందుకు తీసుకున్న చర్యలను ఓటర్లకు వివరించారు. మేం వేసే ప్రతి అడుగు భావితరాల భవిష్యత్తు,రాష్ట్రాభివృద్ధి కోసమేనని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురయ్యిందన్నారు. చాలా కాలనీలు, బస్తీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇప్పుడు ఆ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారో నిలదీయాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ... స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న నవీన్ యాదవ్ ను ఇక్కడ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే... ఇక్కడి ప్రజలు, నియోజకవర్గానికి మేలు జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిరంతరం రాష్ట్రాభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ కసుబ శ్రీనివాసరావు, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, రాచమల్ల రమేష్,శ్రావణ్, ఉపేందర్ 282 బూత్ కమిటీ సభ్యులు కార్తీక్ యాదవ్, శివ యాదవ్ ,కిరణ్ యాదవ్ ,మనోజ్ యాదవ్, బూటి శివనాథ్ ,వినోద్ ,సాయి చారి ,నవనీత్ ,రాహుల్, శ్రవణ్ కుమార్, ప్రేమ్ కుమార్ గౌడ్ ,శివకుమార్, టిప్పు సుల్తాన్, పరాన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మధురానగర్ ప్రచారంలో భాగంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఎంపి గడ్డం వంశీ కృష్ణ కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 09(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ డివిజన్, మధురా నగర్ ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఎంపి గడ్డం వంశీ కృష్ణ కలిసి పాల్గొనడం జరిగింది.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు,కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గోన్నారు.



## శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆవుల ఎల్లయ్య 18వ పడి పూజ మహోత్సవం

కుత్బుల్లాపూర్ నవంబర్ 09(వాయిస్ టుడే): బిఆర్ఎస్ పార్టీ 25వ డివిజన్ అధ్యక్షులు ఆవుల ఎల్లయ్య (18వ పడిపూజ)శ్రీనివాస్ నగర్ ధర్మ శాస్త్ర దేవాలయంలో బ్రహ్మ నాగార్జున ఆచార్యులు (లాలు స్వామి) కారికములచే ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో శ్రీనివాస్ నగర్ ధర్మశాస్త్ర దేవాలయ ఛైర్మెన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాజీ కార్పొరేటర్ రఘూవేంద్ర రావు, చిట్ల దివాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, సతీష్, హరి, నాయకులు దశరథ్, సత్యనారాయణ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నవీన్ యాదవ్ చేయి గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధికి పట్టం కడుదాం

### –ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– జూబ్లీహిల్స్ ప్రచారంలోని చివరి ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య లు ఉన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆదివారం ఆదివారం చివరి రోజు కావడం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇతర ఎమ్మెల్యే లు,నేతలతో కలిసి జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ తో పాటు పలు డివిజన్స్ లో భారీ ర్యాలీ లో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల సేవకు అంకితమైన బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ని అసెంబ్లీ పంపిద్దామని,జూబ్లీహిల్స్ లో అభివృద్ధి సాధిద్దామని బీర్ల అయిలయ్య ప్రచారంలో తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి,పి జె ఆర్ కూతురు విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్09( వాయిస్ టుడే): కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పొల్యూషన్ బోర్డ్ మెంబర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఇక్కడ ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ వచ్చారని కానీ ఇప్పుడు ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో కాలనీ సమస్యలు ఇంత తక్కువ సమయంలోనే పూర్తిచేశామని వాటిలో ముఖ్యమైనవి రేషన్ షాపులు ఏర్పాటు చేయటం కాలనీలోకి బస్సు సౌకర్యం డబల్ బెడ్ రూమ్ సముదాయంలో అంబులెన్స్ సౌకర్యం హిందూ, ముస్లిం, మైనారిటీ కులాలకు వేరువేరుగా స్మశాన వాటికలు. పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయటం వీధి దీపాలు ప్రమాదాలు నియంత్రణకై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామని ప్రజలకు మేలు కలిగే ఎటువంటి పనైనా ప్రజా ప్రభుత్వంలో పూర్తిచేసి తీరుతామని దీనిని మనసులో గుర్తుంచుకొని ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు ఇచ్చే విధంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మీ నిర్ణయం ఉండాలని కోరుకున్నారు.




## తుది దశకు చేరిన జూబ్లిహిల్స్ ఉపఎన్నిక ప్రచారం

### చివరిరోజు ప్రచార కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొన్న కొంపల్లి బిజెపి నాయకులు

కుత్బుల్లాపూర్ నవంబర్09(వాయిస్ టుడే) జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. ఈ సందర్భంగా జూబ్లిహిల్స్ పరిధిలోని బోరబండ డివిజన్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ సబ్యులు ఈటల రాజేందర్ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తాడూరి శ్రీనివాస్ మరియు జూబ్లిహిల్స్ ముఖ్య నాయకురాలు కీర్తి రెడ్డి కలిసి పాల్గొన్నాను. ఈ సందర్భంగా మాకు బాధ్యత ఇచ్చిన 334 %డ% 335 డివిజన్ లో గడప గడపకు బీజేపీ కరపత్రాన్ని ఇచ్చి బీజేపీ గెలుపు యొక్క అవశ్యకత తెలిపాను. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, జిల్లా ఓబీసీ నాయకులు అశోక్, కొంపల్లి పట్టణ నాయకులు నరసింహ, దుర్గా, కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## యాదాద్రి కొండపైన స్త్రీలకు వాయినం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదాద్రి కొండపైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో కార్తీక మాసం సందర్భంగా వాయినం ఇవ్వడం జరుగుతుంది. ప్రతిరోజు కార్తీకమాసం ఫస్ట్ నెల నుండి ఆఖరి నెల వరకు ప్రతిరోజు ఇవ్వడం జరుగుతుంది. సురేందర్ అయ్యగారి చేతుల మీదుగా టెంపుల్ సిబ్బంది. రాజు. భాను ప్రకాష్ టెంపుల్ సిబ్బంది అందరూ కలిసి వాయినాలు ప్రతిరోజు ఇవ్వడం జరుగుతుంది. భక్తులు వాయినం ఇ యడంతో చాలా ఆనందం వ్యక్తం చేశారు. అయ్యగారి ఆశీస్సులు తీసుకున్నారు.





## మీ తోబుట్టువులా ఏ సమస్య వచ్చినా స్పందించి పనిచేస్తా

**కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వనభోజనాలలో మధుయాష్కి గౌడ్**

ఎల్బీనగర్ నవంబర్ 9( వాయిస్ టుడే): కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్లోని హరిణ వనస్థలి నేషనల్ పార్క్ లో జరిగిన వనభోజన మహోత్సవంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. ప్రాంతాలుగా ఏపీ, తెలంగాణ విడిపోయినప్పటికీ నగరంలో నివసించే వారందరూ స్థానికులేనని, అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్నామని,సెటిలర్స్ అనే పదం ఎవరూ వాడకూడదన్నారు. వారందరిని తోబుట్టువులా భావించి ఏ ఆపద వచ్చిన స్పందించి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కులస్తులు తాము నివసించే కాలనీలలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే,జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అవకాశాన్ని బట్టి విద్యా ఉద్యోగాలలో తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

కులస్తులు కోరినట్లుగా సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి, భవనం నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుని కలిసి కోరుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, నాయకులు ధనరాజ్ గౌడ్, అఖిల భరత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుద్ద సత్యనారాయణ, కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని సురేష్ గౌడ్, రాఖీ గౌడ్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కొత్త మహేష్ గౌడ్ నరేందర్ గౌడ్, రమణా గౌడ్, బుర్ర రవీందర్ గౌడ్, న్యాయవాది బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ లంకల దీపక్ రెడ్డి గెలుపుకోసం విస్తృత ప్రచారం నిర్వహించిన ఈటెల రాజేందర్, మర్రి శశిదర్ రెడ్డి

నాచారం (వాయిస్ టుడే):జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక సందర్భంగా బోరబండ డివిజన్ పరిధిలో బిజెపి అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ గతంలో పదేళ్లు అవినీతి పాలన సాగించిన %దీ=ూ%



ప్రభుత్వాన్ని చూసారు, గత రెండు సంవత్సరాల నుండి అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తున్నారు.ఈ రెండు పార్టీల పాలనలో విసిగిపోయిన ప్రజలు ఈ ఉపఎన్నికతో బిజెపి పార్టీని గెలిపించి ఆ రెండు పార్టీల అహంకారానికి అడ్డుకట్ట వేయాలని జూబ్లీహిల్స్ ప్రజలు చూస్తున్నారు.కాబట్టి ఈ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి గెలవబోతున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఇంచార్జ మర్రి మాధవరం కాంతారావు, మోహన్ రెడ్డి, ఇంచార్జ తాడూరి శ్రీనివాస్,రామాంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు,శక్తి కేంద్ర ఇంచార్జ కేతినేని సరళ,రఘుపతి గౌడ్,రాజిరెడ్డి,వేణుగోపాల్,క్రాంతి కుమార్ మరియు ఇతర నాయకులు స్థానిక కార్యకర్తలు.



## నూతనంగా శాంక్షన్ అయి నిర్మాణం లో ఉన్న కాలనీ కమిటీ హాల్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించినా చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 09(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్.రెడ్డి నగర్(వెస్ట్)లో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎం.పి లాడ్స్ నిధులతో నూతనంగా శాంక్షన్ అయి నిర్మాణం లో ఉన్న కాలనీ కమిటీ హాల్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కమిటీ హాల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు టి.నాగేశ్వర్ రావు,ప్రభాకర్ రెడ్డి,బి.శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ పటేల్,శ్రీనివాస్ గౌడ్, రాములు యాదవ్,విజయ్ కుమార్,శేఖర్ గౌడ్,సుధాకర్ చారీ,విజయ్,వీర చారీ,గోపాల్ రెడ్డి,ధనరాజ్, శ్యామ్,నరసింహ రాజు,అరవింద్,చంద్రకళ,ప్రభాకర్ రెడ్డి,చక్రి,నవీన్ రెడ్డి,మురిలి,జోగారాం, కృష్ణ అప్పు,పాపయ్య,మహేష్,శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 10 నవంబరు 2025

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తార్నాక స్ట్రీట్ నెంబర్ 10 లో దాదాపు 45 ఏళ్ల వయస్సున్న ఓ వ్యక్తి పడి ఉన్నాడు. దీనిపై స్థానికులు 100 నెంబర్కు ఫిర్యాదు చేశారు. దీంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. వెంటనే ఆ మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురికి తరలించారు. తార్నాక ప్రాంతంలో ఆ వ్యక్తి బెగ్గింగ్ చేస్తుంటాడనీ పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. మృతుడు పింక్ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుడి పొట్టపై పుట్టుమచ్చ ఉంది.



## ఛత్తీస్‌గఢ్ నేత అమిత్ భగేల్ వ్యాఖ్యలపై సింధీ ప్రజల ఆగ్రహం

### సికింద్రాబాద్ లో సింధీ సమాజం ఆద్వర్యంలో భారీ శాంతి ర్యాలీ

సికింద్రాబాద్ (వాయిస్ టుడే ): తమ సమాజంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఛత్తీస్‌గఢ్ జోహార్ పార్టీ నేత అమిత్ భగేల్ ను వెంటనే పార్టీ నుంచి బహి ష్కరించా లని, అతనిపై క్రిమినల్ కే సులు నమోదుచేయాలని సింధీ సమాజ్ ప్రతి నిధులు డిమాండ్ చేశారు. అమిత్ భగేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నిరసిస్తూ సింధీ సమాజ్ భారీ ర్యాలీ నిర్వ హించారు. భగేల్ సింధీ సమా జాన్ని"పాకిస్తానీలు"గా అభి వర్ణించడం, వారి ఆరాధ్యదేవుడైన భగవాన్ ఝూలేలాల్ గు రించి అవమానకర వ్యా ఖ్యలు చేయడంపై సమాజం తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు జంట నగరా ల సింధీ సమాజ్ క మ్యూనిటీ ప్రజలు ఆదివారం సికింద్రాబాద్ సింధీ భవన్ నుంచి ప్యారడైజ్ వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో పాల్గొన్న సింది కమ్యూనిటీ నేత లుమాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రసంగించారు. ర్యాలీలో పలువురు అమిత్ భ గేల్ ఫ్లెక్సీని చెప్పులతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే ప్రభుత్వం అతడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ దేశ జనాభాను బట్టి చూస్తే తాము తక్కువ శాతంగా ఉన్నప్పటికీ ట్యాక్స్ చెల్లింపులో అందరికంటే ముందు ఉన్నామని వారు తెలిపారు. దేశానికి స్వాతం త్ర్యం రాకముందు నుంచే తాము భారత దేశంలో ఉంటు న్నా మని, అలాంటప్పు డు తమ ను పాకిస్తానీ లుగా పేర్కొనడం అవివేకం అని అన్నారు. తాము ఎవరి జోలికి వెళ్ళమని, తమ వ్యవహారాలు ఏంటో తాము చూసుకుం టామని అన్నారు. తమది అంతా శాంతిని కోరుకునే సమాజం అని, సింధీ కమ్యూనిటీ నాయకులు పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో సింధీ కమ్యూనిటీ ప్రెసిడెంట్ దీపక్ గబా, నాయ కులు సందీప్, జ్యోతి చెంచు లాని, రాజా మహారాజ్, చేత న, నీలం శివ?నాని, రిచా ఖాన్?వాణి, వందలాది మంది సింధీ సమాజ్ ప్రజలు పాల్గొ న్నారు.



## ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ - 2025 బ్రోచర్ ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 09: జీవీఆర్ కరాటే ఆకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన హైదరాబాద్, బషీర్ బాగ్ లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో 20వ ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాచిగూడ లోని కార్పొరేటర్ కార్యాలయంలో కరాటే చాంపియన్ షిప్ బ్రోచర్ ను కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరాటే అనేది పిల్లలకు స్ఫూర్తిని కలిగించడమే కాకుండా, వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి ఒక మంచి వేదిక లభిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, కరాటే మాస్టర్ ప్రవీణ్ చారి, ప్రదీప్, కరీం, బీజేపీ నేతలు లావణ్య, బి.భీమ్ రాజ్, ఎస్.రవియాదవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 134వ అఖిల భారత బ్రహ్మ సమాజ్ సమావేశాలు

కాచిగూడ, నవంబర్ 09: హైదరాబాద్ దక్కన్ బ్రహ్మ సమాజ్ ఆధ్వర్యంలో కాచిగూడ లోని మున్నూరుకాపు భవన్ రెండు రోజుల పాటు నిర్వహించిన 134వ అఖిల భారత బ్రహ్మ సమాజ్ సమావేశాలు ఆదివారం ముగిశాయి. వేదపారాయణం, ఆధ్యాత్మిక ప్రసంగాలతో వక్తలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గోప చందా మాట్లాడుతూ భగవంతుడితో స్నేహం అనేది మానవుడికి లభించిన అత్యంత వరం అని అన్నారు. కళబ్యూణి చటోపాధ్యాయ, రాజారామ్మోహన్ వంటి మహనీయుల ఆధ్యాత్మిక సేవలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. మరో ఆధ్యాత్మికురాలు మధుబింధు మాట్లాడుతూ జీవితంలో కృతజ్ఞత, ఆత్మజ్ఞానం వంటి విలువల ప్రాధాన్యతను వివరించారు. యువత సమాజ సేవలో భాగస్వాములై బ్రహ్మ సమాజ విలువలను విస్తరింప చేయాలన్నారు. వేదభ్యాసం అందరికీ అందుబాటులో ఉండేలా దక్కన్ బ్రహ్మ సమాజ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో రేఖా సహాని, శ్రీరథీ శంకర్, డాక్టర్ వివి లక్ష్మీనారాయణ, దాసరి భారత ప్రసాద్, డాక్టర్ నిమేష్ ప్రభు, బి. ఆత్మీ, డాక్టర్ శోభారాయ్, దేవవ్రత సర్కార్, సర్వేష్ నాయక్, అజయ్ గౌతం, తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి అక్రమాలతో బీఆర్ఎస్, అమలు కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజల నయవంచన

### కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డిని గెలిపించండి....

### మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



కూకట్ పల్లిబీ నవంబర్ 9(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా ప్రచారంలో నేడు చివరి రోజు కావడంతో జూబ్లీహిల్స్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీలంకల దీపక్ రెడ్డి వాలెట్ నమూనాలు ఒకటో నెంబర్ కమలం పువ్వు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయాలంటూ బోరబండ డివిజన్ లో ఓటు అభ్యర్థిస్తున్న మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అవినీతి కుంభకోణాలు జరిగిన విషయాలను గుర్తు చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలు అవినీతిని బొంద పెట్టి అభివృద్ధి జరుగుతుందన్న ఆశతో కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయి గుర్తుతో ప్రజలందరికీ మొండి చేయి చూపించిందన్న విషయాన్ని గుర్తు చేశారు, ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్ ప్రజల అభివృద్ధి కోసమేనని, ప్రజలు యాది ఉంచుకోవాలన్నారు, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ప్రజలకు చేసిన మేలు ఏమి లేదని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ప్రజలను ఓటు అడుగుతున్నారని ప్రశ్నించారు, మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో హైడ్రోమాలు చేస్తూ తమ ఇచ్చిన హామీలను కప్పిపుచ్చుకునేందుకు ప్రజలందరి లోపల ఒక భయానక వాతావరణం సృష్టించేందుకే ఈ హైడ్రాళ్ళు తీసుకొచ్చారని వారు ఏద్దావా చేశారు, ప్రజలకు ఇస్తా అన్న తులం బంగారం ఎటుబాయే, నిరుద్యోగ యువకులకు ఇస్తా అన్న నిరుద్యోగ భృతి ఎటు పోయే? మహిళలకు రూ.2,500 ఎటు పోయే? పీజీ చదువుకునే యువతులకు ఇస్తామన్న స్కూటీ ఎటు పోయే? రైతుబంధు పేరుకు రూ.12 వేల రూపాయలు ఇస్తామని పోయే? పీజీ చదివే యువకులకు ఇస్తా అన్న లాప్టాప్ లేటు పోయే? ఆరు గ్యారెంటీ ల పేరుతో అడ్డమైన హామీలు ఇస్తూ 420 మాదిరి వలె 420 హామీలు ఇవ్వడం ప్రజలందరూ దానిని నమ్మి ఓటు వేస్తే చేయి గుర్తుకు ఓటు వేసినందుకు మొండి చేయి చూపించారని ఎద్దేవ చేశారు, కాబట్టి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ ఓడిపోతేనే బిజెపి పార్టీ గెలిస్తేనే అభివృద్ధికి నోచుకుంటుంది అన్న విషయాన్ని ప్రజలందరూ గ్రహించాలని, ఇది పేరుకే జూబ్లీహిల్స్ అని ఇది ముమ్మాటికీ మురికి హిల్స్ గా మార్చిన ఘనత అటు బి ఆర్ ఎస్ కు ఇటు కాంగ్రెస్కు పార్టీలకు మాత్రమే దక్కుతుందని ప్రజలు గ్రహించాలన్నారు, ఏదేమైనాప్పటికీ హిందూ బంధువులంతా ఏకమై 11వ తారీఖున ఒకటో నెంబర్ పువ్వు గుర్తుపై మన ఇష్ట దైవాన్ని తలుచుకొని ఓటు వేయడం ద్వారా మన జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకుంటుందని విషయాన్ని గంటాపరంగా వారు తెలిపారు ఈ ప్రచారంలో అనేకమంది బోరబండ డివిజన్ నాయకులు మూసాపేట్ డివిజన్ నాయకులు మరియు ఇతర డివిజన్ లో నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## కేటాయించిన బూతులలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తూ జాగ్రత్తగా గమనించాలి

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్



కూకట్‌పల్లి, నవంబర్ 9(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఈ నెల 11 న జరగనున్న ఉప ఎన్నిక సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో అనుకూలంగా ఉన్న ఎన్నికల బూత్ ల వద్దకు ఉదయం 6 గంటలకే చేరుకోవాలని, ఓటింగ్ ప్రారంభమయ్యాక ఓటింగ్ సరళిని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని పార్టీకి చెందిన ప్రతి ఓటు పోల్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. న్యూట్రల్ ఓటర్లను సైతం మన పార్టీకి అనుకూలంగా ఓటు వేసేలా తగిన కృషి చేయాలి రాదన్నారు. ప్రతిపక్ష పార్టీలు, వారి కార్యకర్తల చర్యలను గమనిస్తూ ఉండాలి పార్టీకి చెందిన ప్రతి ఓటు పోలయ్యేలా ఎన్నికల సమయం పూర్తి అయ్యేవరకు మన కార్యకర్తలు నాయకులు జాగ్రత్తగా ఉండాలని కోరారు.



## "ఆధునిక జీవితంలోని ఐదు ఆపదలను ఎదుర్కోవడానికి 5K పరుగును ప్రారంభించిన DCP శిల్పవల్లి

హైదరాబాద్, నవంబర్ 9: నేటి యువతలో పెరుగుతున్న సామాజిక మరియు జీవనశైలి సవాళ్ల గురించి అవగాహన కల్పించడానికి, స్లేట్ ది స్కూల్ ఆదివారం నెక్లెస్ రోడ్‌లో "స్లేట్ స్మార్ట్ స్టార్ట్ 5K రన్ – ఎగైనెస్ట్ 5 పిట్ఫాల్స్, వన్ మిషన్" నిర్వహించింది. యువత మరియు కుటుంబాలను ప్రభావితం చేసే ఐదు ముఖ్యమైన సమస్యలను హైలైట్ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం – బెట్టింగ్, లోన్ యాప్‌లు, జంక్ ఫుడ్, మొబైల్ వ్యసనం మరియు రొటీన్ ఆధారిత అభ్యాసం. జల విహార్‌లో సెంట్రల్ జోన్ DCP శిల్పవల్లి, పాఠశాల డైరెక్టర్ అమర్‌నాథ్ వాసిరెడ్డి మరియు బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ రావుతో కలిసి ఈ పరుగును ప్రారంభించారు. నెక్లెస్ రోడ్ నుండి పీపుల్స్ ప్లాజా వరకు వందలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా %ణజూ% శిల్పవల్లి మాట్లాడుతూ, ఆధునిక సమాజం, ముఖ్యంగా యువత, వారి ఆరోగ్యం, స్థిరత్వం మరియు భవిష్యత్తుకు ముప్పు కలిగించే హానికరమైన అలవాట్లు మరియు డిజిటల్ పరధ్యానాల ప్రభావానికి గురవుతున్నారని అన్నారు. ఇది చాలా కీలకమని ఆమె నొక్కి చెప్పారు. జూదం, దోపిడీ రుణ యాప్‌లు, జంక్ ఫుడ్, మొబైల్ వ్యసనం మరియు బట్టబయలు చేసే విద్య అనే ఐదు విధ్వంసక ధోరణులను అరికట్టడానికి తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు సమాజం కలిసి పనిచేయాలి – పిల్లల సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి. ఆరోగ్యకరమైన, తెలివైన మరియు మరింత బాధ్యతాయుతమైన జీవనశైలిని అవలంబిస్తామని పాల్గొనేవారు ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మైనార్టీల మద్దతు : సయ్యద్ గౌస్ అలీ



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ఈ నెల 11న జరుగునున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, మైనార్టీల మద్దతు ఉంటుందని తార్నాక డివిజన్ సీపీఐ కార్యదర్శి సయ్యద్ గౌస్ అలీ అన్నారు. ఈ మేరకు ఆయన గత కొన్ని రోజుల నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌస్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుతాల్లోనే మైనార్టీలకు రక్షణ ఉంటుందన్నారు. సీఎం రేవంత్రెడ్డి ప్రజా పాలనతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కానీ మరో ప్రక్క కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల మద్య విబేధాలను సృష్టించే ఆ పార్టీలకు ఓటు తో బుద్ది చెప్పాలనీ కోరారు. ఈ ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అన్నారు.

# అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నేతలకు ఈ ఎన్నికల్లోనూ ఓటుతో గుణపాఠం చెప్పాలి

### ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క



కూకట్‌పల్లి, నవంబర్ 9(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని పెద్ద ఎత్తున నాయకులు, మహిళలతో కలిసి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా హాజరై గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలతో కలసి విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ మరియు సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, చైర్ పర్సన్ తెలంగాణ సాంస్కృతిక సారధి డా. జి. వి వెన్నల గద్దర్ పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి హస్తం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోకి నెట్టేసినా, రుణమాఫీ సహా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యావేత్త, యువకుడైన నవీన్ యాదవ్ కు టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంటే బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. 22 నెలలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని నేతలు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున ర్యాలీకి స్థానిక ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు భారీగా హాజరయ్యారు.





# బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీతో
# కేటీఆర్ రోడ్ షోకు విశేష స్పందన

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరిత దశకు చేరుతున్న వేళ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు రోడ్ షోకు విశేష స్పందన లభించింది. రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నాయకత్వంలో గులాబీ సైనికులు, అభిమానులు వేలాదిగా రోడ్ షోలో పాల్గొన్నారు.

ఆదివారం సాయంత్రం లక్ష్మీనరసింహ నగర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ రోడ్ షోలో ప్రగతినగర్, లక్ష్మీనరసింహ నగర్, యూసఫ్ గూడ బస్తీ, చెక్ పోస్ట్, కృష్ణానగర్ తదితర ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, మైనారిటీలు, యువత భారీగా తరలివచ్చారు. ఉత్సాహభరిత వాతావరణంలో గులాబీ జెండాలు, పార్టీ కండువాలు ధరించి, ర్యాలీ కాలినడకన ముందుకు సాగింది.

గుర్రాలు, ఒంటెల ప్రదర్శనలు, ఒగ్గు డోలు, కళాకారుల నృత్యాలు, డీజే%-%డప్పు చప్పుళ్లు, మహిళల బోనాలు, బతుకమ్మలతో ర్యాలీ ఆకర్షణీయంగా ముగిసింది. "జై తెలంగాణ", "బీఆర్ఎస్ జిందాబాద్", "కారు గుర్తుకే మన ఓటు" నినాదాలు మారుమోగాయి.

అంతేకాక, "మా ఫ్రీ స్కూటీలు ఏవి?", "2,500 రూపాయలు ఎప్పుడిస్తారు?", "4,000 రూపాయల పింఛన్ ఏమైంది?", "మా బతుకులు కూల్చేస్తున్న ఈ ప్రభుత్వం మాకొద్దు" వంటి ప్లకార్డులతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేటీఆర్ ప్రసంగం వినేందుకు 5 వేల మందికి పైగా రోడ్ షోకు చేరినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపీ వద్దిరాజుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, పుస్తె శ్రీకాంత్, మర్రి రంగారావు, వాసాల వెంకటేష్, ఆర్వీ మహేందర్, గొల్ల నర్సింగరావు యాదవ్, గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్, కోట్ల వినోద్, షబ్బీర్, పర్వతం సతీష్, ఫయీమ్, చిన్న యాదవ్, సంతోష్ కుమార్, నవీన్, పవన్ రెడ్డి, తలారి వెంకటేష్, వేణుగోపాల్, మహ్మద్ హసన్, మంజుల, భాగ్యలక్ష్మీ, రజిత, విమల, గీత తదితరులు పాల్గొన్నరు







## భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

### – భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఆదివారం రోజు జూబ్లీహిల్స్ ప్రచారం లొ భాగంగా రహమత్ నగర్, యూసఫ్ గూడ లొ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెల్పించాలని ఓటర్ లను కోరారు.ఈ కార్యక్రమం లొ జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్, కూర వెంకటేష్ ఎండీ మజర్,పింగల్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గోన్నారు.





# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సేవాదళ్ పాదయాత్ర
# ఇంటింటికీ కాంగ్రెస్ అభివృద్ధి సందేశం

హైదరాబాద్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలోని రైమత్ నగర్ డివిజన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, సేవాదళ్ నాయకులు– కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. శ్రీరామనగర్, సంజయ్ నగర్, SPR హిల్స్, కార్తిక నగర్, RK నగర్, తార్కారి మార్కెట్ ఏరియా తదితర కాలనీలలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

జితేందర్ మాట్లాడుతూ.. "రైమత్ నగర్ డివిజన్‌లోనే ?1 కోటి 20 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ డివిజన్‌కి 40,000 రేషన్ కార్డులు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఈరోజే ?19,000 కోట్లు వెచ్చించడం మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న అంకితభావానికి నిదర్శనం" అని తెలిపారు.



జితేందర్ ప్రజలకు గుర్తుచేస్తూ.. "సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, ?500 గ్యాస్ సిలిండర్, 6 లక్షల కొత్త రేషన్ కార్డులుఈ అన్నింటితో రాష్ట్రంలో నిజమైన ప్రజా పాలన కొనసాగుతోంది. అభివృద్ధి అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే అభివృద్ధి" అని అన్నారు. అదే సమయంలో, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 7 డివిజన్లలో గత 15 రోజులుగా తపన లేకుండా పనిచేస్తున్న సేవాదళ్ కార్యకర్తలను ఆయన అభినందించారు. ప్రజలు హస్తం గుర్తు చూసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీతో గెలుపునందించాలని కోరారు.

జితేందర్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న సంక్షేమ పథకాల ఫలితాలు ప్రతి ఇంటికి చేరాయి. ఇప్పుడు ప్రజలు అభివృద్ధిని చూసి ఓటేస్తున్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి పునాది కాంగ్రెస్‌తోనే బలపడుతుంది" అని ప్రకటించారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థి విద్యావంతుడు సామాజిక వేత్త.. నవీన్ యాదవ్ దే గెలుపు

### – భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి ):– జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భువనగిరి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఆదివారం చివరి రోజు జూబ్లీహిల్స్ లో మాజీ మున్సిపల్ చైర్మన్, బర్రె జహంగీర్,భువనగిరి భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ, నవీన్ యాదవ్ రెండు పద్యాలు పోటీ చేసిన అనుభవం సామాజికంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా యువకులకు నిరుద్యోగ యువకులకు ఉన్నత ఉద్యోగ రంగంలో పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ మహిళలకు వివిధ శిక్షణ కార్యక్రమాలు యువకులకు వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవకాశాలు పొందే స్పోర్ట్స్ ఉచిత నిర్వాణ క్యాంపులు నిర్వహించడం వల్ల జూబ్లీహిల్స్ ప్రాంతంలో యువకులు విద్యావంతుడని, స్థానికుడని, జూబ్లీహిల్స్ అభివృద్ధికి కృషి చేస్తారని, ఆయనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ముచ్చలా మనోజ్ యాదవ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ కరీం యువజన కాంగ్రెస్ నాయకులతో ప్రచారం నిర్వహించడం జరిగింది.



## వరద బాధితులకు సేవా తరుణి ఆధ్వర్యంలో సామాగ్రి పంపిణీ

తొర్రూరు, నవంబర్ 9 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ హంటర్ రోడ్డులోని ముంపు ప్రాంతానికి గురైన బిఆర్ నగర్ కాలనీకి చెందిన వరద బాధితులకు రూ.38 వేల విలువగల బియ్యం, నిత్యవసర సరుకులు,చీరలు, టవల్స్, దుప్పట్లు, జ్యూట్ బ్యాగ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, డిసిటి లయన్ చల్లా రఘునాథ రెడ్డి, డిసిఎస్ఎస్ లయన్ మార్గం ప్రభాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల కలిగే ఇలాంటి నష్టాలు చాలా బాధాకరమని,కానీ అవి మన చేతుల్లో లేనివి కాబట్టి ధైర్యంగా ముందుకు అడుగు వేస్తూ జీవన విధానాన్ని కొనసాగించాలని తెలియజేశారు.సిడబ్ల్యూసి చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి బాదిత కుటుంబాల మహిళలకు కుట్టు మిషన్ మరియు మగ్గం వర్క్ లాంటివి నేర్పించే ప్రయత్నం చేస్తానని,అందుకు రఘునాథ రెడ్డి ,మార్గం ప్రభాకర్ సహకరిస్తానని తెలిపారు. బాధితులు మాట్లాడుతూ పూట తినడానికి తిండి లేని పరిస్థితిలో మాకు సహాయం చేయడం ఆనందంగా ఉందని, సహాయం చేసిన సేవా తరుణి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ ఉమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల జీవనస్థితిగతులపై అవగాహన అవసరం

తొర్రూరు, నవంబర్ 9 వాయిస్ టుడే : ప్రజల జీవన స్థితిగతులపై విద్యార్థులకు అవగాహన అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాములు అన్నారు. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–1, యూనిట్– 2ల ఆధ్వర్యంలో మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కొనసాగుతున్న క్యాంపు 6వ రోజుకు చేరుకుంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, డాక్టర్ సుజాత పర్యవేక్షణలో ఆదివారం గ్రామంలో విద్యార్థులు ప్రజల జీవనస్థితిగతులపై సర్వే నిర్వహించారు. జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగం తదితర అంశాలపై ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అని, గ్రామీణుల జీవన విధానాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులపై విద్యార్థి దశలోనే అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు వాల్యా నాయక్ , సుజాత మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక సర్వేలు విద్యార్థుల్లో పరిశోధనా స్పృహను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 10 నవంబరు 2025



## 32వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 09 : వరంగల్ తూర్పు 32వ డివిజన్లో ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య అందించడమే లక్ష్యంగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి కుమారుడు పల్లం హరీష్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లం హరీష్ మాట్లాడుతూ డివిజన్ కి చెందిన పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే లక్ష్యంగా అమ్మ నాన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ రాబోయే రోజులలో డివిజన్లో ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యుల ద్వారా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు మహిళలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లం హరీష్ తో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి గ మేరిపల్లి వినయ్, బుదరపు హరికృష్ణ, బైరి ప్రతాప్, గౌడ సందీప్, రాజు (రాజా), శ్రీను, సమ్మయ్య యాదవ్, కేదారి పద్మ, బ్రహ్మం, సతీష్, తాళ్ళపెల్లి శివ, నీలం వినీత్, పల్లం విజయ్, గోపాల్, అంకుష్, ప్రభు సాగర్ మరియు వైద్యులు స్థానిక డివిజన్ ముఖ్య నాయకులు స్థానిక డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు

జమ్మికుంట నవంబర్ 9 (వాయిస్ టుడే): సమాచార హక్కు చట్టం సాధన కమిటీ స్థాపనకు సరిగ్గా ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆదివారం రోజు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డా" చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు చెరుకు పైడయ్య, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సర కాలంలో ఈ కమిటీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేసింది అని, మన లక్ష్యం ౦ ప్రజలకు ప్రభుత్వం దగ్గర కావాలి, ప్రతి పౌరుడు తన హక్కు తెలుసుకోవాలి, పారదర్శకత ప్రజాస్వామ్యానికి ప్రాణం కావాలి అని, గత ఏడాదిలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, ఆలస్యం, లంచగొండితనం వంటి అంశాలపై ఆర్ టి ఐ దరఖాస్తులు సమర్పించాం. ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించాం, ప్రజలకు అందని సేవలను వెలుగులోకి తెచ్చాం అని తెలియజేశారు. ఇక ముందుకు మన లక్ష్యం ప్రతి జిల్లాలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం, యువతను సమాచార హక్కు ఉద్యమంలో భాగం చేయడం, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా నిలవడం అన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఒక కుటుంబం ౦ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపే సదుద్దేశంతో పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమా శంకర్, హుజరాబాద్ మండల అధ్యక్షుడు పల్లె సతీష్ , కార్యదర్శి రేగళ్ల వినయ్ చందర్, జమ్మికుంట అధ్యక్షుడు నేదురు కుమారస్వామి, ఉపాధ్యక్షులు గోవింద సతీష్, ప్రధాన కార్యదర్శి అక్క పెల్లి నవీన్ కుమార్, దాట్ల దుర్గాప్రసాద్, ఎండి ముస్తఫా, ఇల్లంతకుంట అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, వీణవంక అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య, పార్లపల్లి సురేష్, ఆవుల రమేష్, కరుణాకర్ మరియు కమిటీ సభ్యులు పాలుగొన్నారు.




## మత్తు పదార్థాలకు దూరంగా.. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై రమాకాంత్.

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 9బీ మండలం విలాసాగర్ లో ఆదివారం సాయంత్రం పోలీస్ అవేర్నెస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి ఇతర మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ప్రతి ఒక్కరూ వాహనంతో పాటు పత్రాలు ఉంచుకోవాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్ సిబ్బంది రమేష్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 9 : మండలం స్తంభంపల్లి గ్రామంలో ఆదివారం ముత్యపు పరశురాం అనే రైతు వ్యవసాయ పొలంలో ఇనుప స్తంభానికి దగ్గరగా వెళ్లిన ఆవుకు షాకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# గ్రంథాలయం కూల్చిన వారిపై కఠినచర్యలు తీసుకోండి

**టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా సభ్యులే భూమి యజమానులు..**

**2016లోనే కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరాం..**

**కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు యత్నిస్తున్నారు**

**ప్రభాకర్ రెడ్డి,కల్లా సురేందర్ రెడ్డి,రోండ్ల విజయేందర్ రెడ్డి,రోండ్ల మహేందర్ రెడ్డి లపై అనుమానం..**

**కబ్జాకు యత్నించిన వారిపై కేసు నమోదుచేసి ఎఫ్ఐఆర్ చేయాలి**

**పోలీసులకు ఫిర్యాదుచేసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్**




హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హనుమకొండ మండలం వడ్డేపల్లి శివారు (ఓల్డ్ సర్వే నెంబర్స్ 245,255,256,259,260 %డ% 276) న్యూ సర్వే నెం. 41లో గల 2320 గజాల టిఎన్జీవోస్ కు సంబంధించిన భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ తెలిపారు వడ్డేపల్లి లోని సర్వేనెంబర్ 41 లో గల భూమిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసే ప్రయత్నంలో అందులో ఉన్న గ్రంథాలయం గదిని గురువారం అర్ధరాత్రి కూల్చి వేసిన తరుణంలో ఆకుల రాజేందర్ శనివారం సాయంత్రం హనుమకొండ ఏసీపీ మరియు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సిఐలను కలిసి ఫిర్యాదు చేశారు. 1982లో



ఆకుల రాజేందర్, టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు.

టీఎన్జీవోస్ ఉద్యోగుల కోసం విడతలవారీగా 12.30 ఎకరాల భూమిని కొనుగోలు చేసి అందులో ఉద్యోగులకు ఇంటి స్థలాలు దేవాలయం పార్క్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించడం జరిగింది. అయితే కమ్యూనిటీ హాల్ మరియు పార్క్ కోసం కేటాయించిన 2320 గజాల భూమి ఖాళీగా ఉండటంతో 2008లో అందులో గ్రంథాలయం గదిని నిర్మించాము. 2016లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కమ్యూనిటీ హాల్ ను 20లక్షలతో నిర్మాణం పూర్తిచేయాలని కోరగా ఆర్ అండ్ బీ అధికారులు దానిని 1కోటి40 లక్షలకు ఎస్టిమేట్ చేయడంతో అది మూలకు పడిందని తెలిపారు.

ఇది ఇలా ఉండగా తాము 1982లో టిఎన్జీవోస్ సంఘము పేరు మీద కొనుగోలు చేసిన (రిజిష్టర్డ్ డాక్యుమెంట్ No.306/1982,Dt:-18-01-1982) భూమిని ఆనాటి పట్టాదారు ఎర్ర జగన్ మోహన్ రావు వారసుడి ద్వారా కొంతమంది కబ్జాదారులు తిరిగి అదే భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని భూమిపైకి వచ్చి కబ్జా చేసే ప్రయత్నంలో అందులోని గ్రంథాలయం గదిని కూల్చి వేశారని టిఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ భూమిపై టీఎన్జీవోస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూర్తి యజమానులు తప్ప మరెవరికి హక్కు లేదని.. ప్రభాకర్ రెడ్డి,కల్లా సురేందర్ రెడ్డి,రోండ్ల విజయేందర్ రెడ్డి,రోండ్ల మహేందర్ రెడ్డి అనే వ్యక్తులు భూమి కబ్జాకు ప్రయత్నిస్తున్నారని మాకు వారిపై అనుమానం ఉందని, వారిపై చట్టపరంగా కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేయాలని రాజేందర్ పేర్కొన్నారు. కూల్చివేసిన చోటనే తిరిగి గ్రంథాలయం కోసం గదిని మరియు కాంపౌండ్ నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలని కోరినట్టు టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ పోలీసులను కోరారు.

## కొలుసు పద్మావతి కుటుంబాన్ని పరామర్శించిన వల్లభనేని వంశీ



కృష్ణా జిల్లా: ఇటీవల అకాల మృతి చెందిన చెందిన గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త,అభిమాని కొలుసు పద్మావతి కుటుంబాన్ని గన్నవరం మాజి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పరామర్శించారు.ఆయన రాకతో అభిమానులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వంశీతో ఫొటోలు,సెల్ఫీలతో సందడి వాతావరణం నెలకొంది. స్థానికులతో ఎక్కువ సమయం ఆయన ముచ్చదించారు.యువకులు వంశీ జిందాబాద్ అంటూ ప్రాంగణం మార్మోగింది.ఈ సందర్భంగా కొలుసు వెంగళరావు మాట్లాడుతూ వంశీ లాంటి నాయకుడు గన్నవరం నియోజకవర్గంలో నాయకత్వం వహించటం ప్రజల అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో మెండెం రాంబాబు, సాతులూరి రవిప్రకాష్, దాసరి వెంకట శ్రీనివాసరావు, కొలుసు రామకృష్ణ,పలగాని శివాజీ, యస్వంత్, ఉదయ్,అభిమానులు, కార్యకర్తలు,పద్మవతి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## ఏరియాలోని పద్మావతి ఖని & వికే కోల్ మైన్ ను సందర్శించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 9: ఆదివారం న డైరెక్టర్ (ప్లానింగ్ %డ% ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని %డ% వికే కోల్ మైన్ ను సందర్శించారు. వారు ముందుగా పద్మావతి ఖని లో జరుగుతున్న టనల్ పనులను సంబంధిత అధికారులతో సమీక్షించి ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదక పనులను చేయాలని సూచించారు అనంతరం వారు వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి డిస్పాచ్ వివరాలను ఏరియా ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటిరెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం తో పాటు పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్.మహాతో, మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాం ప్రసాద్, వికె కోల్ మైన్స్ , మేనేజర్ రామచంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్ ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# వెంకమ్మ పేరంటాలమ్మ దేవాలయం చైర్మన్‌గా పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) బాధ్యతలు స్వీకరణ

కృష్ణా జిల్లా-గన్నవరం: రామవరప్పాడు వెంకమ్మ పేరంటాలమ్మ తల్లి దేవస్థానం కొత్త ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డ్) చైర్మన్‌గా పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ఈ రోజు అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు.ఆయన సామాజిక సేవకు గుర్తింపుగా ఈ పదవి దక్కింది. స్థానిక నాయకులు,అనుచరులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరైన ఈ కార్యక్రమం అంబరాన్నంటింది. అలంకరించారు.

యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా... ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం యొక్క ప్రముఖ నాయకులు, యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో జరిగింది. ప్రమాణస్వీకారం అనంతరం,చంటి వెంకట్రావు తో పాటు వేదికపై కనిపించారు. యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ,పట్టపు వెంకటేశ్వరరావు ఆలయ అభివృద్ధికి కృషి చేయగల సామర్థ్యం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.దేవాలయ పరిపాలనలో చంటి సేవానిరతి,నిబద్ధత మనకు ఎంతో అవసరం. ఆయన ధర్మకర్తల మండలిని ముందుకు నడిపి,భక్తులకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తారని ఆశిస్తున్నాను,అని పేర్కొన్నారు.

**చైర్మన్ చంటి లక్ష్యం: భక్తుల సంతృప్తియే ముఖ్యం**

చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం,పట్టపు వెంకటేశ్వరరావు (చంటి)సభనుద్దేశించి ప్రసంగించారు. అమ్మవారి ఆశీస్సులతో,నాయకుల సహకారంతో ఈ



బాధ్యతను స్వీకరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ తల్లి సేవలో పాలుపంచుకోవడం నా పూర్వజన్మ సుకృతం. నా లక్ష్యం ఒక్కటే, భక్తులు ఆలయాన్ని సందర్శించినప్పుడు సంతృప్తిగా,సంతోషంగా తిరిగి వెళ్లాలి. ఈ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి,పవిత్రతను కాపాడతాను,అని హామీ ఇచ్చారు. ఆలయానికి ఆదాయాన్ని పెంచడం, అన్నదానం వంటి కార్యక్రమాలను విస్తరించడం,పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తానని తెలిపారు.

**ఘన సన్మానాలు, శుభాకాంక్షలు**

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన చైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ని శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అందరూ కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

